ChimataMusic.com

# శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో..

**చిత్రం: కొండవీటి దొంగ (1990)**

**పాడినవారు: S P బాలు, చిత్ర**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఆమె: శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో..
అది మీకు పంపుకున్నా అపుడే కలలో..
పుష్యమి పువ్వుల పూజ చేస్తా బుగ్గన చుక్కలతో..
ఒత్తిడి వలపుల గంధమిస్తా.. పక్కలలో!!

అతడు: శుభలేఖ అందుకున్నా కలయో నిజమో..
తొలిముద్దు జాబు రాశా చెలికే ఎపుడో..
శారద మల్లెల పూలజల్లే వెన్నెల నవ్వులలో..
శ్రావణ సంధ్యను రంగరిస్తా కన్నులతో!!

ఆమె: శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో..
అతడు: తొలిముద్దు జాబు రాశా చెలికే ఎపుడో!!

**చరణం 1:**

ఆమె: చైత్రమాసమొచ్చెనేమో చిత్రమైన ప్రేమకి??

కోయిలమ్మ కూసెనేమో గొంతునిచ్చి కొమ్మకి..

అతడు: మత్తుగాలి వీచెనేమో మాయదారి చూపుకి..

మల్లెమబ్బులాడెనేమో బాలనీలవేణికి!!

ఆమె: మెచ్చి మెచ్చి చూడ సాగే గుచ్చే కన్నులు..

అతడు: గుచ్చి గుచ్చి కౌగిలించె నచ్చే వన్నెలు..

ఆమె: అంతేలే, కథంతేలే, అదంతేలే!!

అతడు: శుభలేఖ అందుకున్నా కలయో నిజమో..

తొలిముద్దు జాబు రాశా చెలికే ఎపుడో..

ఆమె: పుష్యమి పువ్వుల పూజ చేస్తా బుగ్గన చుక్కలతో..

ఒత్తిడి వలపుల గంధమిస్తా.. పక్కలలో!!

అతడు: శుభలేఖ అందుకున్నా కలయో నిజమో..

ఆమె: శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో!!

## చరణం 2:

అతడు: హంసలేఖ పంపలేక హింసపడ్డ ప్రేమకి..

ప్రేమలేఖ రాసుకున్నా పెదవి రాని మాటతో..

ఆమె: రాధలాగ మూగబోయా పొన్నచెట్టు నీడలో..

వేసవల్లె వేచిఉన్నా వేణుపూల తోటలో!!

అతడు: వాలు చూపు మోసుకొచ్చే ఎన్నో వార్తలు..

ఆమె: ఒళ్ళో దాటి వెళ్ళ సాగే ఎన్నో వాంఛలు..

**అతడు: అంతేలే, కథంతేలే, అదంతేలే!!**

**ఆమె: శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో..**

**అది మీకు పంపుకున్నా అపుడే కలలో..**

**అతడు: శారద మల్లెల పూలజల్లే వెన్నెల నవ్వులలో..**

**శ్రావణ సంధ్యను రంగరిస్తా కన్నులతో!!**

**ఆమె: శుభలేఖ రాసుకున్నా ఎదలో ఎపుడో..**

**అతడు: శుభలేఖ అందుకున్నా కలయో నిజమో!!**